

నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నల్లకుంట ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేదిక నుంచి గణనాథులకు స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ యాకర అమృత, డాక్టర్ గౌతమ్‌రావు



భోలక్‌పూర్ పద్మశాలికాలనీలో నేతాస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేష్ నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బింగి నవీన్



ఆర్య వైశ్య సంఘం అంబర్‌పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను సత్కరిస్తున్న నాయకులు



శక్తియూత్ అసోసియేషన్ ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపయ్యకు పూజలు చేసిన ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ తదితరులు



చప్పల్‌బజార్‌లో గణేశ్ నిమజ్జనం ఊరేగింపులో కార్పొరేటర్ ఉమాదేవి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్



ముషీరాబాద్‌లో గణపతికి పూజలు చేసిన ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌చారి, వీరేశ్



మోహన్‌నగర్‌లో విఘ్నేశ్వరునికి పూజలుచేసిన ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్



భరత్‌నగర్‌లో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి తదితరులు



గౌరీ శంకర ఆలయ సమీపంలోని గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు

బై బై.. విఘ్నేశా

- ప్రశాంతంగా వినాయక నిమజ్జన ర్యాలీలు
- గణనాథులకు స్వాగతం పలికిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్లు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో వేలాది మంది భక్తులు, ప్రజలతో11 రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడు శనివారం నిమజ్జనానికి హుస్సేన్‌సాగర్ తీరానికి తరలివెళ్లాడు. చౌరస్తాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇళ్లు, బస్తీలలో ఏర్పాటు చేసుకున్న చిన్న గణనాథులను ఆటోట్రాలీలు, ఆటోలు, కార్లలో నిమజ్జనానికి ర్యాలీగా తీసుకెళ్లారు. పలు కూడళ్ల ప్రాంతాల్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవసమితి, బస్తీయువజన, కుల సంఘాలు ప్రత్యేక స్వాగత వేదికలు ఏర్పాటు చేశాయి. ర్యాలీగా వచ్చే గణనాథులపూ పూలుచల్లుతూ స్వాగతం పలికాయి. ఈ వేడుకల్లో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ కె.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు యాకర అమృత, కన్నె ఉమాదేవి, దూసరి లావణ్యశ్రీనివాసగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావతివెంకటరెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. - ముషీరాబాద్/ అంబర్‌పేట నియోజకవర్గాల జోన్‌బృందం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి)



అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్‌లోని చైతన్యయూత్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నుముదిరాజ్‌కు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ సంస్థ పక్షాన లోకమాణ్య బాలగంగాధర్ తిలక్ సనాతన యూనిటీ అవార్డు ప్రదానం



యూవేరా అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు టి.రాజేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, కేఎం.రెడ్డి, జయారెడ్డి, నాగశేఖర్, సునీల్, వెంకటేష్, రాజేష్, పరమేష్ తదితరులు



భోలక్‌పూర్ మహాత్మానగర్‌లో గణేష్ నిమజ్జన ఊరేగింపునకు స్వాగతం పలికిన ముస్లింలు మహ్మద్ అలీ, నిజాం, మసీ అలీ, బీజేపీ నాయకుడు బిజ్జి కనకేష్ కుమార్



ముషీరాబాద్ భరత్‌నగర్‌లో వినాయకుడికి పూజలు చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ముషీరాబాద్ గంగపుత్ర కాలనీలో గణనాథునికి పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగేష్ ముదిరాజ్



ఆర్టీసీక్రాస్‌రోడ్డు లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారి పూజల్లో బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాసరావు



పల్లకీలో నిమజ్జనానికి వెళ్తున్న బాగ్ అంబర్‌పేట బూర్జుగల్లీలోని వినాయకుడు



తాళ్లబస్తీలో వినాయక విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అంబర్‌పేట హనుమాన్ దేవాలయం నుంచి పల్లకిలో నిమజ్జనానికి వెళ్తున్న వినాయకుడు



చిక్కడపల్లిలోని వివేక్‌నగర్ బస్తీ మండపంలో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి సుబ్బారావు



ఛేనెంబర్ చౌరస్తాలో అంబర్‌పేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోని అన్నప్రసాద, స్వాగత వేదిక కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వనం రమేష్, కె.రాంచందర్‌రావుగుప్తా తదితరులు



రాంనగర్‌లో గణపతి పూజలో తిరుమల గ్రాఫిక్స్ అధినేత బి.నరేందర్ తదితరులు



డీడీ కాలనీలో గణపతి ఊరేగింపులో పాల్గొన్న కాలనీవాసులు, యువతీ, యువకులు



గణేష్‌నగర్‌లో గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు తదితరులు



నర్సింహాబస్తీలో గణపతి లడ్డూను రూ.1.21 లక్షలకు దక్కించుకున్న దళితసేన రాష్ట్ర అధ్యక్షురాలు డా. రెడ్డిమల్ల పార్వతి, సాముర్తి లక్ష్మి



కాచిగూడ చప్పల్‌బజార్‌లోని భారీ వినాయకుడి నిమజ్జనం ఊరేగింపులో పాల్గొన్న జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ సూరి తదితరులు



తిలక్‌నగర్‌లో శ్రీజీ భక్త మండల్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్ త్రివేది, సీహెచ్.మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలిన గణనాథుడి ముందు బ్యాండ్‌మేళాలతో నృత్యం చేస్తున్న యువతీ, యువకుల బృందం



చిక్కడపల్లి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణపతి పూజలో పాల్గొన్న టీడీపీ నేత సాయి బాబా, మాజీ కార్పొరేటర్ పి.బాల్‌రాజ్ గౌడ్



కృష్ణనగర్‌లో గణపతి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్, నిర్వాహకులు



రాంనగర్ టీఆర్‌టీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జైసింహ, నిర్వాహకులు



భాగ్యనగర్ గణేశ్‌ఉత్సవ సమితి పక్షాన వినాయకులకు స్వాగతం పలికేందుకు గాంధీనగర్ నుంచి ఓపెన్ టాప్ జీపు ర్యాలీ



ఛేనెంబర్ వేదిక వద్ద భక్తులకు, ప్రజలకు పులిహోర, భోజనాలు, స్వీట్లు పంపిణీ చేస్తున్న అంబర్‌పేట నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



భోలక్‌పూర్‌లో సిద్ది వినాయక భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణనాథుని లడ్డూను రూ.6.30లక్షలకు దక్కించుకున్న వ్యాపారి నవీన్‌కుమార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహ



ముషీరాబాద్‌లో శక్తియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని గణేశ్ లడ్డూను రూ.71వేలకు దక్కించుకున్న కూకట్‌పల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగరాజు



బాపూజీ నగర్‌లో అండర్ టీమ్ మహాబల అసోసియేషన్ గణనాథుని లడ్డూను రూ.56వేలకు దక్కించుకున్న యువకుడు సాయికృష్ణ



ఆర్టీసీక్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి లడ్డూను రూ.1.78 లక్షలకు దక్కించుకున్న ఆలయం ధర్మకర్తల మండలి సభ్యుడు గుండ్ల గజానంద్



ముషీరాబాద్‌లో నిమజ్జనానికి తరలివెళ్లిన భారీ గణనాథుడు



రత్నానగర్ వద్ద భక్తులకు అన్నప్రసాదం నిర్వహిస్తున్న కార్పొరే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



బాకారంలోని గణపతి లడ్డూను రూ.52 వేలకు దక్కించుకున్న రాంనగర్ కార్పొరేటర్ రవిచారి తదితరులు



బండమైసమ్మ నగర్‌లో రూ.1.11లక్షలకు దక్కించుకున్న బీఆర్ఎస్ నగర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్



నల్లపోచమ్మ దేవాలయంలో గణపతి లడ్డూను రూ.43,500 దక్కించుకున్న సిద్దార్థ ముదిరాజ్

ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యకిషన్‌రెడ్డి, కార్పొరేటర్ అమృత

సిటీసెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగుల ధర్నా

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ నాయకులు శనివారం చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో నిరుద్యోగులు, పోటీ పరీక్షల అభ్యర్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కయ్య వెంకటేష్, శంకర్‌నాయక్, రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినప్పటికీ కూడా పది వేల ఉద్యోగాలు భర్తీ చేయకపోగా గత ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు 'మేమే ఇచ్చాం' అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. మీడియా ముందు కూడా అబద్ధాలు ఆడటం సరికాదన్నారు. నిరుద్యోగుల వల్ల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులందరూ కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో బాలకోటి విక్రమ్, ఆర్.రవికుమార్, శ్రీనివాస్, నర్సింహ, సంపత్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ పన్నుపై భారీ మినహాయింపును పురస్కరించుకుని చిక్కడపల్లిలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. బీజేపీ సికింద్రాబాద్‌పార్లమెంటు ఈ సందర్భంగా జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ మాట్లాడుతూ మోదీ నిర్ణయంపై దేశప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీ నాయకులు పూస రాజు, ఉమేష్ బాలకుమార్, ఆనంద్, సంయుక్తరాణి పాల్గొన్నారు.

నేడు సంపూర్ణ చంద్రగ్రహణం

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆదివారం రాత్రి సంపూర్ణచంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 12 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటలవరకు చిక్కడపల్లిలోని ఆలయాలను మూసివేయనున్నట్లు ఆయా ఆలయాల నిర్వాహకులు తెలిపారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ, శుద్ధి అనంతరం ఆలయాలను తిరిగి భక్తుల సందర్శనార్థం తెరుస్తామని చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి, వివేక్‌నగర్ ఆంజనేయస్వామి, ఆర్టీసీక్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి, బాగ్‌లింగంపల్లి షిర్డీసాయిబాబా ఆలయాల ఈవోలు వివరించారు.

శివాంతక సంగ్రామం గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన శివాంతక సంగ్రామం గ్రంథావిష్కరణ సభ శనివారం రాత్రి త్యాగరాయ గానసభలో ఆచార్య శిప్రముని పీఠం ఆధ్వర్యంలో జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన సాహితీవేత్త త్రోవగుంట వెంకటసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాటక రచనలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ మాట్లాడుతూ గురుపూర్ణిమ విశిష్టతను వివరించారు. సమాజానికి పౌరాణిక నాటక ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ గాయకులు, నటుడు అక్కిరాజు సుందరరామకృష్ణ మాట్లాడుతూ నేడు ఆవిష్కృతమైన అద్భుతమైన ఈ నాటకరచన నేటి కళాకారులకు ఒక విలక్షణమైన ప్రదర్శన చేయడానికి అనువుగా ఉంటుందన్నారు. సభకుముందు సంగీత గురువు లక్ష్మీకామేశ్వరి శిష్యులు అన్విత, జోషినిగానవి లలితగీతాలు, దేశభక్తి గీతాలు మధురంగా ఆలపించి ప్రేక్షకులను ఎంతో రంజింపచేశారు.

● దేవస్థాన సేవాసమితి వైస్‌చైర్మన్‌కు సన్మానం

అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి వైస్‌చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గడ్డం లక్ష్మణ్‌గౌడ్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ ఆయనను శనివారం సన్మానిస్తున్న సేవా సమితి ప్రతినిధులు గడ్డం శ్రీధర్‌గౌడ్, లింగారెడ్డి, శశిధర్‌గౌడ్, సురేష్‌గౌడ్, సత్యప్రసాద్ గౌడ్, వెంకటేష్‌గౌడ్, శంకర్‌గౌడ్; సుధాకర్, కిషోర్, తిరుమల్‌గిరి